RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక | The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 31 | గురువారం 7.5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు :8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## తగ్గనున్న పగటి ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేలా వాతావరణ శాఖ శుభవార్త తెలియజేసింది. తాజా నివేదిక ప్రకారం రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా పడే సూచనలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. గత కొద్దిరోజులుగా పెరిగిన ఎండ వేడి తగ్గి వాతావరణం కొంత ఆహ్లాదకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ మార్పుల ప్రభావంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు తగ్గే అవకాశముందని తెలిపారు. దీంతో వేసవి తాపం నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది. పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రానున్న మూడు రోజులు ఆకాశం మేఘావృతంగా ఉండనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాజధానిలో మే 6న ఉష్ణోగ్రత 38 నుంచి 39 డిగ్రీల మధ్య ఉండగా, మే 7, 8 తేదీల్లో అది 37 నుంచి 38 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉంది. ఇటీవల వీచిన బలమైన ఈదురు గాలుల కారణంగా జిల్లాలో ఒక షెడ్డు కూలి నలుగురు మృతి చెందిన ఘటనను అధికారులు గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

## రాష్ట్ర భద్రతా సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి

**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇవాళ బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్?లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు హైదరాబాద్ సీపీ వి.సి సజ్జనార్ సహా పలువురు సీనియర్ పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో శివధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే పోలీస్ శాఖలో వివిధ హోదాలో పని చేసిన అనుభవాన్ని ఉపయోగించుకునేలా గత నెలాఖరున డీజీపీ హోదాలో పదవి విమరణ చేసిన శివధర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాల పరిమితికి స్టేట్ సెక్యూరిటీ అడ్వైజర్?గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిరోధం, రోడ్డు భద్రత తదితర కీలకమైన పోలీసింగ్ అంశాలపై ప్రభుత్వానికి ఆయన దిశానిర్దేశం చేయనున్నారు.

## మెట్రో విస్తరణపై కేంద్రంతో చర్చలు..



**ఢిల్లీ (తెలంగాణ వాణి)**
పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్ర పట్టణాభివృద్ధి మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి కలుసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై ముఖ్యంగా చర్చ జరిగింది. మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టుకు ఇప్పటికే కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన నేపథ్యంలో, తుది అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు అమలు వేగం పెంచేందుకు కేంద్ర సహకారం అవసరమని ఆయన వివరించారు. అదనంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో మార్గాన్ని ఫేజ్-3లో చేర్చాలని కూడా కోరారు. ఈ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన పెండింగ్ నిధులు, పట్టణాభివృద్ధి ప్రాజెక్టులపై కూడా చర్చించబడింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మెట్రో విస్తరణ అత్యవసరమని సీఎం స్పష్టం చేశారు. జేబీఎస్ నుంచి మేడ్చల్, శామీర్‌పేట దిశగా మెట్రో మార్గాలను విస్తరించడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సీఎంతో పాటు ఉన్నతాధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై కూడా కేంద్ర మంత్రులతో సీఎం వరుస భేటీలు కొనసాగిస్తున్నారు.

## వ్యవసాయ రంగంలో మార్పులకు తొలి మెట్టుగా పంటల మార్పు ఉండాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి



**హనుమకొండ (తెలంగాణ వాణి)**
: వ్యవసాయ రంగంలో మార్పులకు తొలి మెట్టుగా పంటలు మార్పిడి ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఘనంగా నిర్వహించారు. మెగా రైతు మేళా సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో సమగ్ర మార్పులు అవసరమని, పంటల మార్పిడి ద్వారా రైతులు లాభదాయక సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. రాష్ట్రంలో వరి, పత్తి పంటలపై అధిక ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశముందని, ఉద్యాన మరియు వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలని అన్నారు. కోతుల బెడదతో అనేక భూములు పాడవుతున్నాయని, చిన్న రైతులకు ఫెన్సింగ్ సబ్సిడీ ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. రైతులు సంఘటితంగా ఉండి దళారుల దోపిడీకి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువులు, ప్రమాదకర పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు మార్గదర్శనం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మరింత లాభం కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయడానికి మెగా రైతు మేళా వేదికగా నిలిచిందని అన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలపైనే ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెగా రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి, రైతులతో మాట్లాడి పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఆధునిక పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఉద్యాన అధికారి అనసూయ పాల్గొన్నారు.

## రైతుల రక్తం తాగిన పార్టీ కాంగ్రెస్...

### రైతులు కాళ్లు పట్టుకోవడం కాదు.. కాలర్ పట్టుకోవాలి : కేటీఆర్



**వరంగల్ (తెలంగాణ వాణి)**
వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది త్యాగాల గడ్డ.. పోరాటాల గడ్డ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ కదం తొక్కిందని గుర్తుచేశారు. వరంగల్‌లో ఏం మొదలుపెట్టినా విజయవంతమవుతుందని తెలిపారు. వరంగల్‌లో పోరాటాల విల్లు ఎక్కుపెడితే.. ద్రోహుల గుండె జల్లుమంటుందని పేర్కొన్నారు. విజయవంతమవుతుందన్నారు. వరంగల్‌లో పోరాటాల విల్లు ఎక్కుపెడితే.. ద్రోహుల గుండె జల్లు మంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద దొంగలు అని.. రాహుల్ వరంగల్ డిక్లరేషన్ సభ పెట్టి దొంగ హామీలు ఇచ్చారన్నారు. ఇవాళ్టితో కాంగ్రెస్ నయవంచనకు నాలుగేళ్లు నిండాయన్నారు. రైతుల రక్తం తాగిన పార్టీ కాంగ్రెస్.. రైతు డిక్లరేషన్‌లో 34 హామీలు ఇచ్చారన్నారు. ఇచ్చిన 34 హామీలలో ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. బాండ్ పేపర్లు రాసి కాకమ్మ కథలు చెప్పారు. రైతులు దొంగ హామీలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రెండున్నరేళ్లు పూర్తైనా రైతు డిక్లరేషన్ ఊసే లేదన్నారు. ఎకరానికి రూ. 15 వేలు ఎందుకు ఇవ్వట్లేదని.. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగిందా? అని ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. అన్ని పంటలను బోనస్ ఇచ్చి కొంటామన్నారు. కౌలు రైతుకు ఎకరానికి రూ. 14 వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంట బీమా పథకం ఎక్కడికి పోయింది..? అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రం అన్నారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారన్నారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్, రేవంత్ ఎక్కడికి పోయారన్నారు. దుక్కి దున్నే రైతులను దారుణంగా వంచించారన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అన్నారు. నాట్లేసే టైమ్‌కు కేసీఆర్ రైతుబంధు పడేదన్నారు. కేసీఆర్ రైతుబంధు పథకాన్ని అందరూ కాపీ కొట్టారన్నారు. రైతులు పెట్టుబడి సాయం కోసం అప్పుల పాలయ్యేవారన్నారు. రైతులకు 11 విడతలుగా రూ. 73 వేల కోట్లు ఇచ్చారన్నారు. కేసీఆర్ సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారన్నారు. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్‌ను గల్లా పట్టి నిలదీయాలన్నారు. ఎన్నికల తర్వాత రుణమాఫీ ఎగబెట్టాడన్నారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ వచ్చి భద్రకాళి మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా.. టోపీ బారానా అన్నారు. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల్లో పురుగుల మందు తాగారన్నారు. కాంగ్రెస్ పాలనలో దందాలు, కమీషన్లు, కొట్లాటలు రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లు లేరన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవన్నారు. రాహుల్‌కు మాత్రం పైసల మూటలు పంపుతున్నారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. ఆగమైన తెలంగాణను బాగు చేసింది బీఆర్ఎస్ నే నన్నారు. రైతు ప్రగతికి అద్భుతమైన పథకాలు కేసీఆర్ తెచ్చారన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలో లేరన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామన్నారు. పదేళ్లలో రైతులకు రూ. 5 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయన్నారు. కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. లక్కెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారన్నారు. కాంగ్రెస్ పాలనలో వెనకటి రోజులు మళ్లీ వచ్చాయన్నారు.

## కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విజయ్‌కు ఊహించని షాక్



**తమిళనాడు (తెలంగాణ వాణి)**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన 'తమిళగ వెట్రి కళగం' ప్రభుత్వ ఏర్పాటులో కీలక అడ్డంకిని ఎదుర్కొంటోంది. మెజారి టీకి అతి సమీపంలోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తమిళనాడు గవర్నర్ నుంచి విజయ్‌కు అనుమతి లభించలేదు. మ్యాజిక్ ఫిగర్ విషయంలో విజయ్ ఇచ్చిన వివరణపై గవర్నర్ సంతృప్తి చెందకపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

**ఆగిన విజయకేతనం: 112 వద్దే మద్దతు**

తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా.. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్పష్టమైన మెజారిటీ 118. అయితే.. ప్రస్తుత లెక్కల ప్రకారం విజయ్‌కు 112 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని క్లెయిమ్ చేసిన విజయ్, ఆరుగురు ఎమ్మెల్యేల లోటును భర్తీ చేసే విషయంలో గవర్నర్‌ను ఒప్పించలేకపోయారు. రాజ్యాంగ నిబద్ధత ప్రకారం సంపూర్ణ మెజారిటీ ఉంటేనే ప్రమాణ స్వీకారానికి అనుమతిస్తామని గవర్నర్ స్పష్టం చేశారు. "ప్రభుత్వ ఏర్పాటుకు ఖచ్చితంగా 118 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉండాల్సిందే" అని ఆయన తేల్చి చెప్పారు. తన వద్ద ఉన్న బలాన్ని నిరూపించుకోవడంలో విజయ్ విఫలం కావడంతో, ప్రస్తుతానికి ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ నిలిచిపోయింది.

## మాట తప్పితే రాళ్లతో కొట్టండి

### టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లోనూ పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని ఆ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తేల్చి చెప్పారు. తాను ఇచ్చిన మాటను తప్పితే అమరుల స్థూపం స్తంభానికి కట్టేసి రాళ్లతో కొట్టాలన్నారు. హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య-ఫీజుల నియంత్రణ అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్య, వైద్యం కోసమే తెలంగాణలో ప్రతీ కుటుంబం 70 శాతం ఖర్చు చేసే పరిస్థితి ఉన్నదని అన్నారు. 1,200 మంది ప్రాణ త్యాగం చేసి.. ఎంతో మంది విద్యార్థులు లాఠీ దెబ్బలు తిని రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఒక సంవేదనతో పాలన చేయాల్సి ఉండేనని చెప్పారు. కానీ.. ఆ పని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు నియంత్రణ కోసం తిరుపతిరావు కమిషన్ వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌పై ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం అందించడాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావిస్తే వాటిని ఉచితంగా అందించడం సాధ్యమేనని చెప్పారు. కానీ.. ప్రస్తుత ప్రభుత్వం ఆ బాధ్యత నుండి తప్పుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టటంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. ఫీజుల దోపిడీ నియంత్రణకు ఈ నెలలోనే చట్టం తేవాలని డిమాండ్ చేశారు.





అలాగే.. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అవినీతిపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కే కుట్రలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని నియంత్రించాల్సిన ముఖ్యమంత్రే ప్రైవేట్ విద్య సంస్థల ప్రారంభోత్సవాలకు వెళ్తూ వారిని ఎంకరేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రే మన విద్యాశాఖ మంత్రి కావటం ఖర్మ అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. త్వరలోనే తమతో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీవో 7తో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు మంగళం పాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని.. పెండింగ్‌లో ఉన్న రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే.. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అడ్డగోలు అవినీతి జరుగుతున్నదని కవిత ఆరోపించారు.

## కేటీఆర్ అహంకార మాటలు తగ్గించుకోవాలి : మంత్రి సీతక్క



**ములుగు (తెలంగాణ వాణి)**
: రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకున్న బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, కేటీఆర్ తన అహంకార మాటలను తగ్గించుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ తమ నాయకుడు రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తమ నాయకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత 10 ఏళ్ళు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు వారి ఫాంహౌస్ లలో పండిన పంటలను అద్భుతంగా అమ్ముకున్నారని, రైతులను మాత్రం ఉరి వేసుకొనెలా చేసి దుష్ట పాలన, దుర్మార్గపు పాలన కేసిఆర్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాలు చేస్తూ దేశ ప్రగతిలో, రాష్ట్ర అభివృద్ధిలో నాడు నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ గారి వరకు ఎన్నో త్యాగాలు చేశారని, ఫారెన్ లో చదువుకున్నాని చెప్పే కేటీఆర్ ఈ రకంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పై అబద్దాలతో అక్కసు వెల్లగక్కుతున్న దుర్బుద్ధీ కేటీఆర్ ది అని ఇతరులు చనిపోయేలా ప్రేరేపించే చరిత్ర వారిదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమాయకులు చనిపోతే వారిపై పార్టీ కండువాలు కప్పి రాజకీయం చేసిన నీఛ బుద్ధీ బీఆర్ఎస్ నాయకులదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా రాకుండా, ధాన్యం కొనుగోలు చేయకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా అద్భుతంగా ధాన్యం సేకరణ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఓట్లు ఉన్నప్పుడు మాత్రమే కేసీఆర్ బయటికి వస్తాడని. పేద ప్రజల సమస్యలను పట్టించుకోడని అన్నారు. మేడారం జాతర విషయంలో తప్పుడు కూతలు కూస్తున్నా కేటిఆర్ కు సమ్మక్క-సారలమ్మ ఆగ్రహంతో ఆగం కాక తప్పదని హెచ్చ రించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మాని నిజాలు తెలుసుకోవాలని.. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ములుగు మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ పాల్గొన్నారు.

# సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

బంగాల్ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ప్రజా తీర్పు వల్ల ఓడిపోలేదని, కుట్రతో పరాజయం పాలైనట్లు పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తనకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్? అధినేత్రి సోనియా, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారని చెప్పారు. ఇకపై తాను ఇండియా కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. "బంగాల్ సీఎం పదవికి రాజీనామా చేయను. లోక్‌భవన్‌కు వెళ్లను. గవర్నర్‌కు రాజీనామా ఇవ్వను. ఎందుకంటే, లెక్కింపు ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో ప్రజా తీర్పును దోచుకున్నారు. పార్టీ మనోధైర్యాన్ని దెబ్బతీయ డానికి ఉద్దేశపూర్వకంగా కౌంటింగ్?ను నెమ్మదింపజేశారు. ఇకపై అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం. ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. కేంద్రం నియంత్రణలో ఈసీ పనిచేసింది."

**'బంగాల్‌లో బీజేపీతో కాకుండా ఈసీతో పోరాడాం'**

అయితే, ఈ ఎన్నికల్లో టీఎంసీ పోటీ బీజేపీకి వ్యతిరేకంగా కాదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగానేనని మమత ఆరోపించారు. ఇకపై ఈసీపై ఎలా పోరాడాలో పార్టీలో చర్చించి, ముందుకెళ్తామని చెప్పారు. అదే



సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పౌరుల ప్రజాస్వామ్య హక్కులను, ఈవీఎంలను లూటీ చేయడానికి సీఈసీ విలన్‌గా మారారని మమత ఆరోపించారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో 80-90 శాతం ఛార్జింగ్ ఎలా ఉంటుంది? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మట్నదటి రౌండ్ కౌంటింగ్ పూర్తయ్యాక బీజేపీకి 195-200 సీట్లు రాబోతున్నాయని ఎలా చెప్పారన్నారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న గందరగోళాన్ని కూడా మమత వివరించారు. ఐదు రౌండ్లు మిగిలి ఉండగా తాను 30,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు, బీజేపీ అభ్యర్థులు 200 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది, 200 మంది బయటి గూండాలతో ప్రాంగణంలోకి ప్రవేశించారని ఆమె పేర్కొన్నారు. వెంటనే బీజేపీ నాయకులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి కౌంటింగ్ ఏజెంట్లను కొట్టడం ప్రారంభించారని ఆమె చెప్పారు. తాను కొన్ని నిమిషాలు కౌంటింగ్ కేంద్రంలో ఉన్నానని, ఆ సమయంలో కడుపు, వెనక భాగంలో కొట్టారని ఆరోపించారు. అంతేకాదు, తన పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే, ఆ సమయంలో సీసీటీవీని ఆఫ్ చేశారని తెలిపారు. మరోవైపు, ఎన్నికల సమయంలో బంగాల్ పోలీసులు అచేతనంగా ఉండిపోయారని ఆమె వ్యాఖ్యానిం చారు. కేంద్రబలగాలు కూడా ఈసీతో కుమ్మక్కై కౌంటింగ్ కేంద్రాల్లో తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళనైన తనతోనే అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల అనంతరం, తమ పార్టీ కార్యాలయాలపైనా దాడులు చేస్తున్నారని మమత తెలిపారు. అయితే, హింసతో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేయడానికి 10 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని మమత పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 206 స్థానాలు గెలుచుకుని, రాష్ట్రంలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. అంతేకాదు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 77 స్థానాల సంఖ్యను ఆ పార్టీ అధిగమించింది. మరోవైపు, గత అసెంబ్లీ ఎన్నికల్లో 212 సీట్లు గెలుచుకుని ఘనవిజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్, ఈసారి 80 సీట్లతో వెనుకబడి రెండో స్థానానికి పరిమితమైంది.

# బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్?లో ఎన్నికల్లో హ్యాట్రిక్? సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సహపరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీని నియమించింది. బంగాల్ ముఖ్యమంత్రి అంశంపై పరిశీలకులు తొలుత ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. అనంతరం శాసనసభాపక్షనేతను ఎన్నుకోనున్నారు. అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా, సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని నియమిస్తూ బీజేపీ ప్రకటన విడుదలు చేసింది. అసోంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చరిత్ర సృష్టించింది. దీంతో మరోసారి హిమంతబిశ్వశర్మ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశం ఉంది. మరోవైపు, పుదుచ్చేరి పరిశీలకుడిగా కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయను నియమించింది. మరోవైపు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కనీవినీ ఎరుగని రీతిలో విజయ దుందుభి మోగించింది. దీంతో చాలా చోట్ల సంబరాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం బంగాల్? రాష్ట్ర సచివాలయం నబన్నాలో ప్రభుత్వ ఉద్యోగులు సంబరాలు చేసుకున్నారు. రాజకీయ మార్పు పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాషాయ జెండాలను ఊపుతూ నినాదాలు చేశారు. హౌరాలోని బహుళ అంతస్తుల భవనంలో 'జై శ్రీరామ్',




'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. నబన్నా లోపల తాము ఇంతకు ముందు ఇలాంటి దృశ్యాలు చూడలేదని, ఉద్యోగుల బృందం అకస్మాత్తుగా నినాదాలు చేయడం ప్రారంభించారని ఓ అధికారి పేర్కొన్నారు. అయితే, పరిస్థితి ప్రశాంతంగా ఉందని ఆయన తెలిపారు. వారి నినాదాల వల్ల ఎలాంటి ఘర్షణ గానీ, పనిలో అంతరాయం గానీ కలగలేదని చెప్పారు. అయితే, అకస్మాత్తుగా వారు చేసిన ఆ నినాదాలు చాలా మందిని ఆశ్చర్యపరిచాయని అన్నారు.

**'గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది'**

"ఈ రోజు మేం చాలా సంతోషంగా ఉన్నాం. మేం మార్పు కోసమే ఓటు వేశాం. చివరికి అది సాధ్యమైంది. ఈ రోజు మేం ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా మాట్లాడగలుగు తున్నాం. మొత్తానికి గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది. మేం కష్టాలను ఎదుర్కొన్నప్పుడు కూడా మాట్లాడలేకపోయాం. ఈ రోజు ఆ భయాలు పూర్తిగా తొలగిపోయాయి" అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు, బంగాల్?లో నూతనంగా కొలువుదీరే ప్రభుత్వంపై ఆ రాష్ట్ర ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. కొత్త ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను, ముఖ్యంగా కరువు భత్యం (డీఏ)కు సంబంధించిన బకాయిలను పరిష్కరిస్తుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల ప్రచార సమయంలో, బంగాల్‌లో అధికారంలోకి వస్తే బీజేపీ 7వ వేతన సంఘాన్ని అమలు చేస్తుందని, 45 రోజుల్లోగా డీఏ బకాయిలను చెల్లిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగుల ఆశలు చిగురించాయి. ఇదిలా ఉండగా, బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ భారతావని దృష్టిని ఆకర్షించాయి. సోమవారం కౌంటింగ్? రోజు బీజేపీ, టీఎంసీ మధ్య పోరు హోరాహోరీగా కొనసాగింది. చివరికి మమత కంచుకోటను బద్దలు చేస్తూ బీజేపీ భారీ విజయాన్ని సాధించింది. బంగాల్?లోని 293 స్థానాల్లో 207 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. తృణమూల్? కాంగ్రెస్?(టీఎంసీ) 80 స్థానాలను సొంతం చేసుకుంది. దీంతో టీఎంసీ 15 ఏళ్ల నిరంతర పాలనకు బీజేపీ ఓ ముగింపు పలికింది.

## ఒకే కుటుంబం- 3పార్టీల నుంచి ముగ్గురు పోటీ చేసి ఎమ్మెల్యేలుగా విజయం

# లాటరీ కింగ్‌కు తగిలిన పొలిటికల్ లాటరీ!

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌కు పొలిటికల్ లాటరీ తగిలింది. ఆయన కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మూడు వేర్వేరు ప్రధాన రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసి గెలిచారు. శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని లాల్‌గుడి స్థానం నుంచి అన్నాడీఎంకే తరఫున పోటీ చేసి విజయఢంకా మోగించారు. ఇక శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ పుదుచ్చేరిలోని కామరాజ్ నగర్ స్థానంలో సొంత పార్టీ లట్చియ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) తరఫున నెగ్గారు. మరోవైపు శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున తమిళనాడులోని హీరో విజయ్‌కు చెందిన టీవీకే తరఫున విక్కి విక్కం స్థానంలో గెలుపొందారు. పార్టీ ఏదైనా సరే గెలుపు మాత్రం లాటరీ కింగ్ కుటుంబానికే లభించింది. గతంలో ఎన్నికల బాండ్ల ద్వారా ప్రధాన రాజకీయపార్టీలకు భారీ విరాళాలిచ్చిన శాంటియాగో మార్టిన్, ఇప్పుడు నేరుగా తన కుటుంబీకుల ద్వారా రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు రెడీ అయ్యారు.

**జోస్ ఛార్లెస్ మార్టిన్ : సొంత పార్టీతో విజయఢంకా**

శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ గురించే మనం తొలుత చెప్పుకోవాలి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఈయన ఆస్తుల విలువ రూ.600 కోట్లకు పైమాటే. లాటరీ వ్యాపారం చేసే మార్టిన్ గ్రూపునకు మేనేజింగ్ డైరెక్టర్‌గా జోస్ ఛార్లెస్ వ్యవహరిస్తున్నారు. ఆయన 2015లో దిల్లీలో అప్పటి బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ సమక్షంలో అధికారికంగా పార్టీలో చేరారు. జోస్ ఛార్లెస్ మార్టిన్ బీజేపీలో సుమారు 9 సంవత్సరాల పాటు (2015 నుంచి 2024 వరకు) పనిచేశారు. పుదుచ్చేరిలోని బీజేపీ నాయకత్వంతో వచ్చిన విభేదాల కారణంగా 2024లో పార్టీకి దూరమయ్యారు. వాస్తవానికి ఈయన కుటుంబం తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందింది. అయితే తన రాజకీయాల కోసం పుదుచ్చేరిని జోస్ ఛార్లెస్ ఎంచుకున్నారు. ఈనేపథ్యంలో ఈసారి పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన 2025 డిసెంబరులోనే లట్చియ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) పార్టీని ఏర్పాటు చేశారు. ఆ వెంటనే బీజేపీ, ఏఐఎన్ఆర్‌సీ పార్టీలతో కూడిన ఎన్‌డీఏ కూటమిలో జోస్ ఛార్లెస్ చేరారు. దీంతో ఆయనకు కీలకమైన కామరాజ్ నగర్ అసెంబ్లీ సీటును కేటాయించారు. ఈయన



తన సమీప ప్రత్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి పీకే దేవదాస్, టీవీకే అభ్యర్థి సుమన్‌లపై 10,000కుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**రాజకీయాలను ప్రభావితం చేసే ఆలోచనే లేదు : జోస్ ఛార్లెస్ మార్టిన్**

"నేను తమిళనాడు నుంచి పుదుచ్చేరికి పూర్తిగా షిఫ్ట్ అయ్యాను. ఇక నన్ను బయటి వ్యక్తి అనడం సరికాదు. పుదుచ్చేరిని సింగపూర్, హాంకాంగ్‌లా డెవలప్ చేయాలని నేను అనుకుంటున్నాను. ఇక్కడి ప్రజల జీవితాలను మార్చాలని భావిస్తున్నాను. పుదుచ్చేరి ప్రజలు నా మాటలను విశ్వసిస్తున్నారు. అంతే తప్ప తమిళనాడు, పుదుచ్చేరిలలో రాజకీయాలను ప్రభావితం చేయాలనే ఆలోచన మా కుటుంబానికి లేనే లేదు. కేవలం నాకు సీటు కేటాయింపులో జాప్యం చేసినందుకే బీజేపీని వీడాను. నేను బీజేపీని వీడినా, ఇంకా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్‌ను, మేకిన్ ఇండియా ప్రోగ్రాంను ఆరాధిస్తూనే ఉన్నాను" అని ఇటీవలె ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోస్ ఛార్లెస్ మార్టిన్ వ్యాఖ్యానించారు.

**లాల్‌గుడిలో లీమారోస్ మార్టిన్ గెలుపు**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లా లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే తరఫున గెలిచారు. సమీప ప్రత్యర్థి టీవీకేకు చెందిన కృపా కృష్ణన్‌పై 2,739 ఓట్ల తేడాతో ఆమె నెగ్గారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం లీమారోస్ ఆస్తుల విలువ రూ.1,049 కోట్లు. లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే గెలవడం గత 2 దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. గతంలో ఈ సీటు డీఎంకే కంచుకోటగా ఉండేది. 2006, 2011, 2016, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో లాల్‌గుడి సీటు డీఎంకేకే దక్కింది. ఈ ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థి టి పరివల్లల్ 5,230 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**రెండు నెలల క్రితమే అన్నాడీఎంకేలోకి**

లీమారోస్ మార్టిన్ తొలుత ఇండియా జననాయక కచ్చి పార్టీలో 14 సంవత్సరాల పాటు (2012 నుంచి 2026 వరకు) పనిచేశారు. ఆ పార్టీలో ఆమె డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, ఆ తర్వాత జాయింట్ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలను నిర్వర్తించారు. అయితే పార్టీ నాయకత్వం నుంచి సరైన గుర్తింపు లభించడం లేదని పేర్కొంటూ, 2026 ఫిబ్రవరి 10న ఆమె ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది రోజులకే 2026 ఫిబ్రవరి 17న అన్నా డీఎంకేలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆ పార్టీ మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

**లాటరీ కింగ్ అల్లుడి విజయం**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున కూడా తమిళనాడులో విజయఢంకా మోగించారు. ఆయన విక్కివక్కం స్థానంలో హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు. సమీప ప్రత్యర్థి డీఎంకేకు చెందిన కార్తీక్ మోహన్‌పై 17,302 ఓట్ల తేడాతో ఆధవ్ అర్జున విజయం సాధించారు. ఇక మూడో స్థానంలో నిలిచిన అన్నా డీఎంకే అభ్యర్థి విజయ కుమార్ కంటే 47,107 ఓట్లను ఎక్కువగా పొందారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో విక్కివక్కం స్థానంలో డీఎంకేనే గెలిచింది.

**టీవీకేలో నంబర్ 2 నేతగా గుర్తింపు**

శాంటియాగో మార్టిన్ కుమార్తె డైసీ మార్టిన్‌ను ఆధవ్ అర్జున పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీలో ప్రధాన కార్యదర్శిగా (ఎన్నికల ప్రచార నిర్వహణ విభాగం) ఆయన వ్యవహరిస్తున్నారు. అంటే విజయ్ తరఫున ఎన్నికల ప్రచార వ్యవహారాలన్నీ ఆధవ్ అర్జున పర్యవేక్షించారు. టీవీకేలో నంబర్ 2గా ఈయనకు పేరు వచ్చింది. దీన్నిబట్టి పార్టీ నిర్ణయాలను ప్రభావితం చేయగలిగే కీలక నేతగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోంది. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆధవ్ అర్జున ఆస్తుల విలువ రూ.534.90 కోట్లు.

## 7న విజయ్ ప్రమాణస్వీకారం?

తమిళనాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమ తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలకు విజయ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని తెలిపారు. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి తమిళనాడు ప్రగతిపైనే దృష్టి సారిస్తామని ఆయన ఉద్ఘాటించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్ర సహకారం కావాలని విజయ్ కోరారు. మరోవైపు, రాహుల్ శుభాకాంక్షలపై స్పందించిన విజయ్, తమిళనాడు అస్తిత్వం, సంస్కృతి పరిరక్షణకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా, గురువారం తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చెన్నై నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే, బుధవారం గవర్నర్‌ను కలవనున్నట్లు టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు.

## 'పాక్‌పై భారత్‌దే సంపూర్ణ ఆధిపత్యం



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా భారత్ చేసిన దాడులపై ఆస్ట్రియన్ వైమానిక యుద్ధ విశ్లేషకుడు, చరిత్రకారుడు టామ్ కూపర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌పై భారత్ దాడులను స్పష్టమైన సైనిక విజయంగా అభివర్ణించారు. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణల్లో భారత్‌కు ఉన్న నిర్ణయాత్మక ఆధిక్యాన్ని ఈ సందర్భంగా హైలైట్ చేశారు. భారత్ సైనికపరంగా పాక్‌ను మించిపోవడమే కాకుండా తన ప్రణాళికాబద్ధమైన, కచ్చితమైన ప్రతిస్పందన ద్వారా ఒక బలమైన వ్యూహాత్మక సందేశాన్ని కూడా దాయాది దేశానికి ఇచ్చిందని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో టామ్ కూపర్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్‌లోని ప్రధాన ఉగ్రవాద శిబిరాలపై భారత్ అత్యంత విజయవంతమైన ప్రతీకార దాడులు నిర్వహించింది. అంతేకాకుండా భారత్ చేరుకోలేదని భావించిన అసాధ్యమైన లక్ష్యాలను కూడా ఛేదించింది. దీంతో పాక్ తీవ్రంగా నష్టపోయింది. అందుకే పాకిస్థాన్ రక్షణాత్మక ధోరణిలోకి వెళ్లిపోయింది. భారతదేశ కార్యాచరణ సామర్థ్యం దాని వ్యూహాత్మక విధానంలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది. పాకిస్థాన్‌లోని దేనిపైనైనా దాడి చేయగలమని, తమను ఆపలేరని పాక్‌కు భారత్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. భారత్ చేపట్టిన దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ ప్రయత్నించింది. భారత వైమానిక, సైనిక స్థావరాలు, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉద్రిక్తతను పెంచడానికి ప్రయత్నించింది. భారత వైమానిక రక్షణ వ్యవస్థలు అనుకున్న విధంగానే కచ్చితంగా పనిచేశాయి. పాక్ నుంచి దూసుకొస్తున్న రాకెట్లు, క్షిపణులు, యూఏవీలు వంటి 95-98 శాతానికి పైగా క్షిపణులను అవి అడ్డుకుని ధ్వంసం చేశాయి. పాక్ ప్రతీకార చర్యలు దాదాపు పూర్తిగా విఫలమయ్యాయి" అని టామ్ కూపర్ పేర్కొన్నారు.

## టీఎంసీ ఓటమిపై సంబరాలా?




బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమిపై కాంగ్రెస్ పార్టీలోని కొందరు సభ్యులు మురిసిపోతుండడంపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోం, బంగాల్‌లలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజలు చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి, దేశం కోసం బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పోరాడాలని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. "కాంగ్రెస్‌లోని కొందరు, ఇతరులు కొందరు బంగాల్‌లో టీఎంసీ ఓటమిని చూసి సంబరపడి పోతున్నారు. వారు ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అసోం, బంగాల్ ప్రజల తీర్పును దొంగిలించడం అనేది భారత ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు. స్వల్ప రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టండి. ఇది ఒక పార్టీకి లేదా మరొక పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది భారతదేశానికి సంబంధించిన విషయం."

**మమతతో ఏకీభవిస్తున్నా!**

బంగాల్‌లో బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసిందని ఆ రాష్ట్ర మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ బీజేపీ కమిషన్‌గా మారిపోయిందని ఆరోపించారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని అనైతికతం, చట్టవిరుద్ధం అని పేర్కొన్నారు. మమతా బెనర్జీ చేసిన ఈ వ్యాఖ్యలతో రాహుల్ గాంధీ పూర్తిగా ఏకీభవించారు. "ఎన్నికల కమిషన్ మద్దతులో బీజేపీ అసోం, బంగాల్ ఎన్నికలను చోరీ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మేము మమతా బెనర్జీతో ఏకీభవిస్తున్నాం. బంగాల్‌లో 100 కంటే ఎక్కువ సీట్లు చోరీ అయ్యాయి" అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**మమతా బెనర్జీ ఏమన్నారుంటే?**

"బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసింది. ఎన్నికల కమిషన్ అనేదికి బీజేపీకి కొమ్ముకాసే కమిషన్‌గా మారింది. నేను సీఓకు, మనోజ్ అగర్వాల్?కు ఫిర్యాదు చేసినా వారు ఏమీ చేయడం లేదు. దీనిని మీరు విజయమని భావిస్తున్నారా? ఇది అనైతిక విజయం, ఇందులో నైతికత ఏమీ లేదు. కేంద్ర బలగాలు, ప్రధాని, కేంద్ర హోంమంత్రి అండతో ఎన్నికల కమిషన్ చేసినవన్నీ పూర్తిగా చట్టవిరుద్ధం. ఇది కేవలం లూటీ, లూటీ, లూటీ మాత్రమే. అయినా సరే మేము మళ్లీ పుంజుకుంటాం" అని మమతా బెనర్జీ అన్నారు. కాగా, 2025 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 206 స్థానాలను కైవసం చేసుకొని చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 77 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ, ఈసారి ఏకంగా బంగాల్?లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం విశేషం. మరోవైపు గత ఎన్నికల్లో 212 స్థానాల్లో ఘనవిజయం సాధించిన టీఎంసీ, ఈసారి కేవలం 80 స్థానాలకే పరిమితమై రెండు స్థానానికి పడిపోయింది. కాంగ్రెస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితమైంది. గతమెంతో ఘనకీర్తి కలిగిన లెఫ్ట్ ఫ్రంట్ కూడా కేవలం 2 స్థానాలతో సరిపెట్టుకుంది. మరో ఇద్దరు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. దీనితో బంగాల్?లో బీజేపీకి తిరుగులేని విజయం దక్కింది. ఈ గెలుపుపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ వ్యవస్థాపకుడైన డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కల ఇన్నేళ్లకు నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ దృష్టిలో ఈ విజయం రాజకీయాలకు అతీతమైనదని, రాష్ట్రాన్ని సురక్షితంగా, సుభిక్షంగా ఉంచాలనే తమ వ్యవస్థాపకుడి ఆశయమని అన్నారు. అందుకే బంగాల్ ఉన్నతికి తమ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ లో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆర్డీవో కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆర్డీఓ రామ్మూర్తితో ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యల పరిష్కారానికి వచ్చే వారికి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆదేశించారు. సమయపాలన పాటించాలని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా ప్రజల్లోకి వెళ్తాయన్నారు. ఐడిఓసీ లో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రం మండల పరిధిలోని గోదూరు, తిమ్మాపూర్ తాండ గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని కాపాడాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ మే 06 (పీపుల్స్ డైరీ)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చిన రైతులు. వెంటనే జిల్లా కలెక్టర్ హైమావతి తో ఫోన్ లో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలు లో బారదన్, టార్పాలిన్ సమస్య రాకుండా చూసుకోవాలని, లారీలో ఎప్పటికప్పుడు వెంట వెంటనే లోడ్ పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**జగిత్యాల:మే 06(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణం 1వ వార్డుకు చెందిన సంబు రాయలింగు - లక్ష్మి దంపతులకు, సంబు మల్లయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరై బుధవారం ఇంటి గృహ ప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ చెట్టే గంగాధర్, కోరే గంగమ్మల్లు కచు రాజమల్లు, దయాల కిష్టయ్య లబ్ధిదారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు కోనుగోలు చేయాలని రైతుల ధర్నా

### మద్దతు తెలిపిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని అరెపల్లె వడ్ల కోనుగోలు కేంద్రం వద్ద నెల రోజుల నుంచి వడ్లు పోసి ఎండలో నిరీక్షిస్తున్నామని ఆవేదనతో అరెపల్లె రైతులు బుడగ జంగాల కాలనీ ప్రధాన రహదారిపై గంట సేపు బైఠాయించి, ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి రైతుల ధర్నాకు మద్దతు తెలిపి, ధర్నాలో పాల్గోన్నారు. అనంతరం హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి ధర్నా దగ్గరకు వచ్చి, సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ తో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఫోన్ ద్వారా మాట్లిండించగా, తహశీల్దార్ సానుకూలంగా స్పంది ంచి, 2, 3 రోజుల్లో వడ్లు కోనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు, బీజేపీ నాయకులు ధర్నానువిరమించుకున్నారు. గంటపాటు బైపాస్ రోడ్డులో వాహానాలునిలిచిపోయాయి. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ వడ్లు కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కోనుగోలు ప్రక్రియలో జాప్యం చేస్తుందని, రైతులను అరిగోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాలు, తరగు పేరుతో 5 నుంచి ఆరు కిలోల తరగు తీస్తూ రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు . ఎలాంటి ఆంక్షలు లేకుండా వడ్లు కోనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. అధికారులు మాత్రం కోత పెట్టడం ఏమటని ప్రశ్నించారు. రైతులు 20 రోజులుగా వడ్లు అరబోస్తున్నారని మ్యాచర్ వచ్చిన ఎందుకు బారదాన్ ఇవ్వడం లేదని అధికారుల ను ప్రశ్నించారు. మంత్రి పోన్నం ప్రభాకర్ నియోజక వర్గం లో రైతుల పరిస్థితి ఇంత ఘోరంగా ఉంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుందన్నారు. అరెపల్లె కేంద్రంలో 3 లారీలు పెట్టి త్వరితగతిన కోనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2,3 రోజుల్లో వడ్లు కోనుగోలు చేయకపోతే పెద్దయెత్తున రైతులతో మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ హుస్నాబాద్ పట్టణ కోశాధికారి బుర్ర రాజు, నాయకులు దొంతరబోయిన సాంబరాజు, మల్లెత్తుల మహేష్, రైతులు మ్యాకాల బాలయ్య, కాశవేని వీరయ్య, సావుల మల్లేశం, గోర్ల రాజు, కళ్లూరి కనుకయ్య, సావుల కనుకయ్య, పచ్చిమట్ల సత్యం, తోట్ల మహేందర్, శ్రీకాంత్, పోతరవేని మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు



**రాజపేట మే: 06(తెలంగాణ వాణి విలేఖరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే కోనేటి రాయుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వైస్ చైర్మన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ రాచకొండ స్వామి మాట్లాడుతూ జూన్ 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు శ్రీ స్వామివారి ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవం శ్రీ స్వామి వారి ఆలయ శిఖరం పై సుదర్శన చక్రం ప్రతిష్ఠ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం మహా అన్నప్రసాద కార్యక్రమలు, గ్రామస్తులు మరియు దేవాలయ కమిటీ సహాయ సహకారంతో శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. కావున భక్తులు అధిక సంఖ్యలో ద్రవ్య దాన శ్రమ దానం ప్రకటించి స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాలలో పూజ కైంకర్యాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవార్ల తీర్థ ప్రసాదంతో పాటు వారి అనుగ్రహమునకు పాత్రులై నిరంతరం స్వామి సన్నిధిలో నిత్య పూజలతో ఆనందం పొందుతూ భక్తులెల్లరు శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవ కార్యక్రమాలను తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భోగ లక్ష్మీనారాయణ,బొద్దుల వెంకటేశం గాడి పెల్లి శ్రవణ్, కుమార్ వల్లకాటి బాబురావు, సామల భాస్కర్,బింగి శివరాజ్, చింతపండు శ్రీధర్ రావు, ఉప్పల రమేష్,కటకం సంతోష్,బీతోజు వెంకటేశం, చెన్నా బాల సిద్దులు,వెంగల్ దాస్ యాదగిరి,మహేశ్వరం సుధాకర్, కటకం గణేష్, మదూరి బాలయ్య, చేన్న నర్సింగరావు, మహేశ్వరం దయాకర్, బల్ల నాగభూషణం లోక శ్రీనివాస్, వీరబత్తిని విజయ్,బల్ల వివేక్ లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్.డీ



**పటాన్ చెరు (తెలంగాణ వాణి రిపోర్టర్)**
జీవ క్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మీ దేవిని డాక్టరేట్ వరించింది. 'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్ తో కలిపి స్వల్ప-శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే శీర్షికతో ఆమె అధ్య యనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఊబకాయం, టైప్ 2 మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగు పరిచిందని నిరూపించిందన్నారు. హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు. ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీ ఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించి ందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచిస్తున్నట్టు తెలిపారు.

## రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ఖమ్మం (తెలంగాణ వాణి)**
ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం ఖిల్లా వద్ద జరుగుతున్న రోప్ వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుతం లోయర్ స్టేషన్ పాయింట్ వద్ద పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాకాలంలో పనులు నిలిచిపోకుండా ఉండేందుకు అవసరమైన పనులను ఇప్పుడే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రోప్ వే కేబిన్ల తయారీ పనులు కోల్‌కతాలో సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. రోప్ వే ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకాభివృద్ధి జరుగుతుందని, ఖమ్మం ఖిల్లా ప్రాంతాన్ని ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రోప్ వే నిర్మాణంలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ రోప్ వే పనులు పరిశీలనలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, ఏజెన్సీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంథని (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంథని ఆర్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి కార్యక్రమం జోరుగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజర య్యారు. కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మలహర్రావు,పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు చేతుల మీదుగా అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇచ్చి ప్రభుత్వ సేవలు ఇంకా వేగంగా అందేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పని చేయా లని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళల సంక్షేమం,పేద కుటుంబాల ఆర్థిక భద్రత,పిల్లల పోషణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని వివరించా రు.అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ,తడి సిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా సూచించారు. ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజలు, లబ్ధిదారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.





## పంట అవశేషాలను కాల్చవద్దు

### పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం (తెలంగాణ వాణి)**
పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**



**మంచిర్యాల (తెలంగాణ వాణి)**

ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి సందర్శించి గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారులు మురుగు కాలువలు ఓపెన్ వెల్స్ సామాజిక ఇంకుడు గుంతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని పూర్తి పని దినాలు కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడక నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ గ్రామపంచాయతీలో జరిగే గ్రామ ప్రజల శుభ కార్యక్రమాలకు ఇతర చిన్న చిన్న కార్యక్రమాలకు కేవలం స్టీల్, అల్యూమినియం ఇత్తడి వస్తువులను మాత్రమే వినియోగిస్తున్న విషయం తెలుసుకుని గ్రామపంచాయతిని ఆకస్మికంగా సందర్శించి వినియోగిస్తున్న వస్తువులను పరిశీలించి వివరాలు ప్రజలను అడిగి తెల్సుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. అనంతరం మండలంలోని గట్రావుపల్లి గ్రామ పంచాయతీ సాలేగూడ గొండ్వానా పంచాయతీ రాయి సెంటర్ కేంద్రాన్ని సందర్శించి అమరవీరుడు కొమురంభీమ్ కు నివాళులు అర్పించి రాయి సెంటర్ కమిటీ సభ్యులు గ్రామస్థులతో ముఖా ముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. రాయి సెంటర్ విధి విధానాలు ఉపాధి హామీ పథకం పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ పంచాయతీ కార్యదర్శి మౌనిక తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి శ్యామ్ శేఖర్ రాయి సెంటర్ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

## పేదల అన్నదాన సత్రంపై ఇన్ని కుట్రలా ?

- **ఎన్ని అడ్డంకులు వచ్చినా అన్నదానం ఆగదు : కోనేరు కోనప్ప**
- **పేదల కడుపులు నింపడమే లక్ష్యం...రాజకీయాలకు తావు లేదు**



**కాగజ్ నగర్ (తెలంగాణ వాణి)**

సిర్పూర్ నియోజకవర్గంలో మంచి నీళ్లు కూడా సక్రమంగా అందించలేని నాయకులు, ప్రస్తుతం కోనేరు కోనప్ప పై ఎంతో నిస్వార్థంగా నిర్వహిస్తున్న అన్నదాన సత్రాన్ని మూసివేయాలనే ఉద్దేశంతో వెనుక నుంచి కుట్రలు పన్నుతున్నారని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పేద ప్రజలకు ఆకలితో అలమటించే సమయంలో భోజనం పెట్టడం అనేది ఒక మహత్తర సేవ. అలాంటి సేవను అడ్డుకోవడానికి ప్రయత్నించడం మానవతా విలువలకు విరుద్ధమని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని కుట్రలు పన్నిన పేదల కోసం ప్రారంభించిన ఈ అన్నదాన సత్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపబోనని కోనేరు కోనప్ప ధృడంగా చెబుతున్నారు. పేదల ఆకలి తీర్చడం తన బాధ్యతగా భావించి, ప్రతి రోజూ వేలాది మందికి భోజనం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఇది రాజకీయ కార్యక్రమం కాదని, పూర్తిగా మానవతా దృక్పథంతో చేపట్టిన సేవ కార్యక్రమమని ఆయన పేర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో అధికారులు కూడా నిష్పక్షపాతంగా ఆలోచించి, ఎవరైనా ఒత్తిళ్లకు లోనుకాకుండా నిజాయితీగా వ్యవహరించడం అవసరం. పేదల కోసం జరుగుతున్న సేవా కార్యక్రమాన్ని అడ్డుకోవడం కాకుండా, దానికి సహకరించడం ద్వారా సమాజానికి మేలు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. అందువల్ల మానవతా దృక్పథంతో ఆలోచించి, ఎలాంటి రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా అధికారులు పేదల పక్షాన నిలిచి, అన్నదాన సత్రం నిరంతరంగా కొనసాగేందుకు సహకరించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, అనేక మంది ఆకలి తీర్చే ఆత్మీయ సేవ అనే విషయాన్ని గుర్తించి, అందరూ కలిసి దీనిని కొనసాగించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన వ్యక్తపరిచారు.

## అన్నదాతల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**సంగారెడ్డి/నారాయణఖేడ్ (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిజాంపేట్ మండలంలోని నాగ్ధర్ గ్రామంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్తలు వచ్చి రైతులు ఏ విధంగా వ్యవసాయం చేసుకోవాలి సూచించారు మరియు ఎరువులు (యూరియా) ఏవిధంగా వాడాలి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఎలా పొందాలి మరియు మార్కెట్లో గిరాకీ ఉన్న వంగడాలను సేద్యం చేసుకోవాలని , క్రిమి సంహారక మందులను తకువ మోతాదులో వాడాలని సూచించారు రైతులకి ఎవరికైనా నూతన సేద్యం చేయడం కొరకు విత్తనాలు కావలసిన వారు హైద్రాబాద్ లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి వచ్చి తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో , మరియు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, శాస్త్రవేత్తలు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేపాల్ రాజధాని ఖాట్మండులో తెలుగు కవి సమ్మేళనం

**ఖాట్మండు మే 06 (తెలంగాణ వాణి)**

తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం చోటు చేసుకుంది. రాష్ట్ర, దేశ సరిహద్దులు దాటి నేపాల్ లో అరుదైన రీతిలో తెలుగు కవి సమ్మేళనం జరిగింది.ఇండో- నేపాల్ కవి సమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఇరవై మంది కి పైగా ప్రఖ్యాత కవులు కవితా గానం చేశారు.వంద మందికి పైగా తెలుగు వారు దీనికీ హాజర య్యారు.నేపాల్ రాజధాని ఖాట్మండు లోని క్రిస్టల్ పశు పతి హోటల్ ఈ సమ్మేళనా నికి వేదికైంది.ఐఏఎస్ అధికారి,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్ తన మిత్ర బృందం ఆధ్వర్యంలో 135 మంది తెలుగు వారితో చేపట్టిన నేపాల్ యాత్రలో భాగంగా ఈ కవి సమ్మేళనం నిర్వహించా రు.యాత్రా చరిత్రలో ఇదొక అపురూప సన్నివేశంగా పేర్కొనవచ్చు.ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ ఎస్ రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జీవీ శ్యాం ప్రసాద్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రముఖ కవి అన్నవరం



దేవేందర్ కవిసమ్మే ళనాన్ని ప్రారంభించారు. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లా డుతూ తెలుగు సాహిత్యం విశ్వజనీనమైనదని అన్నారు. యాత్రల వల్ల ప్రపంచ జ్ఞానం సాహిత్యకారులకు విస్తృత మవుతుందని అన్నారు.ఈ కవి సమ్మేళనం లో బూర్ల వెంకటేశ్వర్లు గాజుల రవీందర్ నాంపల్లి సుజాత మాడిశెట్టి గోపాల్ రావికంటి



శ్రీనివాస్ స్థంబంకాడి గంగాధర్ సివి శ్రీనివాస్ డాక్టర్ కూరెళ్ళ పద్మాచారి,కృష్ణ గోపాల్ ముత్తినేని శ్రీనివాసరావు డాక్టర్ దాసోజు జ్ఞానేశ్వర్ సంపత్ అశోక్ జ్యోతి గోనె శ్రీనివాస్ ప్రేమలత తదితరు లు పాల్గొని యాత్రల మీద మంచి కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జు న్ దేవ్ నల్లవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉచిత మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

**కరీంనగర్ (తెలంగాణ వాణి)**

ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మరియు డా.బంగారి రజని ప్రియదర్శిని ఆధ్వర్యం లో రెనే హాస్పిటల్ మరియు శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మోకాలు కీలు మార్పి డి శస్త్ర చికిత్సకు ఎంపిక చేయబడిన 18 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేసి వారందరినీ బుధ వారం హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే,ప్రతి ఏటా నిర్వహించినట్టే,ఈ సంవ త్సరం కూడా రేనే వైద్య సంస్థల అధినేత.ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి వారి తల్లిదండ్రుల పేరు మీద నిర్వహిస్తున్న,శ్రీ లక్ష్మి మహే శ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆరోసారి కీలు మార్పిడి వైద్య శిబిరాన్ని విజయవంతంగా చేయడం జరిగింది.ఈమధ్యనే నూతనంగా ప్రారంభించిన అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానమైన.జాన్సన్ అండ్ జాన్సన్ వేల్లీస్ కంపెనీ రోబో టిక్ కీళ్ల మార్పిడి విధానం ద్వారా ఎంపిక చేయబడ్డ 18 మందిలో 8 మందికి రోబోటిక్ విధానం ద్వారా కీళ్ల మార్పిడి చేయగా,మిగతా వారికి కొన్ని వైద్యపరమైన కారణాలవల్ల సాధారణ పద్ధతిలో మోకాలి కీళ్ల మార్పిడి చేయడం పూర్తి గా ఉచితంగా చేయడం జరి గింది.2026 మార్చి నెలలో జరిగిన ఉచిత మోకాలి కీళ్ల మార్పిడి మెడికల్ క్యాంపుకి విచ్చేసిన సుమారు 600 మంది పేషెంట్ల నుండి 18 మంది లబ్ధిదారులను లక్కీ డ్రా విధానం ద్వారా ఎంపిక చేసి వారందరికీ మోకాలి కీళ్ల మార్పిడి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాన కొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ,ముఖ్య అతిథిగా పాల్గొని,ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి సమాజానికి చేస్తున్న ఉచిత వైద్య సేవల ను కొనియాడుతూ సుమారు నలభై లక్షల రూపాయల వైద్యాన్ని ఉచితంగా అందిం చడం అనేది చిన్న విషయం కాదని అన్నారు.అంతే కాకుండా



అత్యాధునిక రోబోటిక్ కిల్లమార్పిడి విధానాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రానికి తీసుకురావడమే కాకుండా అట్టి సాంకేతికతను తన తల్లిదండ్రుల పేరు మీద నెలకొల్పిన శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు అందజేయడం అనే ది గొప్ప విషయమన్నారు. ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లితం డ్రులు నిరక్షరాస్యులైనప్పటికీ తమ అందరికి ఉన్నత విద్యా బుద్దులు నేర్పించారని, చిన్న తనంలోనే తన తండ్రిని కోల్పోయినప్పటికీ తన తల్లి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొ ని తమ అందరికి బంగారి భవిష్యత్ అందించిందని అందుకే భౌతికంగా తన తల్లిగారు మన మధ్య లేకున్నా సేవా కార్యక్రమాల రూపంలో ఎల్లప్పుడూ చిరంజీవి గా ఉండాలని ఇలాంటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంలో తన సతీమణి,రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఫౌండర్ డా.రజని ప్రియ దర్శిని సహకారం ఎంతో ఉందని తన ప్రతి సేవా కార్యక్రమాల్లో తనతో పాటు విదేశాల్లో ఉంటున్న తన సోదరులను కూడా భాగస్వామ్యులను చేస్తూ తనకు ఎంతో సహకారం అందిస్తోం దని అన్నారు.కేవలం రెండు రోజుల్లోనే 18 మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిం చడంలో కీలక పాత్ర పోషించి న తమ వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు.తాము భవిష్యత్తులో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా ఈ ఉచిత మోకాలి కీళ్ల మార్పిడి కార్యక్రమాన్ని వైద్య విద్యను అభ్యసిస్తున్న వారి కుమారులైన డా.బంగారి సాత్విక్ మరియు డా.రిత్విక్ ద్వారా కొనసాగిస్తామని. అలాగే రజని ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా పదిమంది పేద దంపతులకు ప్రతి ఏటా ఉచితంగా ఐవీఎఫ్ విధానం ద్వారా వైద్యం అందిస్తామని. మరీ ముఖ్యంగా 2026 డిసెంబర్ నుండి శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సెరిబ్రల్ పాల్సీ వ్యాధి తో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచిత వైద్యం అందించే ఆలోచన చేస్తున్న ట్లు ఈ సందర్భంగా తెలియజే యడం జరిగింది.ఈ కార్యక్ర మంలో రజని ఐవిఎఫ్ ఫౌండర్ మరియు రెనే వైద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్. డా.రజని ప్రియదర్శిని మరియు రెనీ హాస్పిటల్ అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ మునిష్,అనస్తీసియా డాక్టర్ కృష్ణారెడ్డి,డా.లతీష్ రెడ్డి,గుండె వైద్యులు డా.సురేష్ కుమార్, ఆర్థోపెడిక్ డాక్టర్ సుధీర్ ద్వారాక్ నాయుడు జనరల్ ఫిజిషయన్ డా.నిఖిల్ లక్ష్మణ్ పీజీ వైద్య విద్యార్థులు డాక్టర్ విశాల్ అండ్ వైభవ్ సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కమలుద్దిన్ డైటీషియన్ డా.పులి స్ఫూర్తి,జూనియర్ వైద్య బృందమైన డా.నవ్య, డా.సారా ఫాతిమా, డా.ఆదిత్య మరియు ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రైతులు వ్యవసాయ మార్కెటింగ్ సదుపాయాలు ఉపయోగించుకోవాలి

**జిల్లా వ్యవసాయ,ఉద్యాన శాఖ,కోఆపరేటివ్,**

**మార్కె టింగ్,సహాయ వ్యవసాయ సంచాలకులు**

**కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిది)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా రైతు వారోత్స వాలను పురస్కరించుకొని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, కరీంనగర్ లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక,స్వల్ప కాలిక పంట రుణాలు, సహకార సంఘాలు మరియు ఎఫ్.పి.ఓల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన స్టేట్ అబ్జర్వర్ పి.ఈశ్వరయ్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం అంది స్తున్న రుణ సదుపాయా లు, సబ్సిడీ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు సహకార సంఘాలు మరియు ఎఫ్.పి.ఓలలో సభ్యత్వం పొందడం ద్వారా ఉత్పత్తుల విక్రయంలో మెరుగైన ధరలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవ సాయ అధికారి జె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు,మార్కెట్ యార్డుల సేవలు, గిడ్డంగి సదుపాయా లు,రైతు బజార్లు మరియు



ఈ-మార్కెటింగ్ అవకాశా లను వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను సరైన వేదికల ద్వారా విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చని పేర్కొన్నారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి ఉద్యాన పంటల సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులు,డ్రిప్ ఇరిగేషన్,మల్చింగ్,ప్రభుత్వ ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పించారు.జిల్లా కోఆపరేటివ్ అధికారి రామానుజాచార్యులు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్న రుణ సదుపాయా లు,విత్తనాలు, ఎరువుల పంపిణీ,ఇతర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డులు,రైతు బజార్లు మరియు ఎఫ్.పి.ఓల ద్వారా విక్రయించి మెరుగైన ధరలు పొందవచ్చని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాల కులు రణధీర్ రెడ్డి మాట్లాడు తూ రైతులు ఆధునిక సాగు పద్ధతులతో పాటు మార్కెటింగ్ అంశాలపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా లాభపడే విధంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెడీసీసీ బ్యాంకు ఏజీఎం నాగరాజు ఎఫ్ పిఓ చైర్మన్ శంకరయ్య మండల వ్యవసాయ అధి కారులు,సత్యం,వంశీ కృష్ణ, సంతోష్ కుమార్,ఇతర బ్యాంకు ప్రతినిధులు,వ్యవ సాయ విస్తరణ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ (తెలంగాణ వాణి)**

జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో 'మన ఇసుక వాహనం' అమలుపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 'మన ఇసుక వాహనం' ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా ఏప్రిల్ 1 నుండి జిల్లాలో పకడ్బందీగా అమలు





అవుతుందన్నారు. ఏప్రిల్ మాసంలో 'మన ఇసుక వాహనం' ద్వారా 6852 ట్రాక్టర్ల ఇసుక తరలించడం ద్వారా ప్రభుత్వానికి 18 లక్షల 50 వేల 978 రూపాయలు, మే మాసం 5వ తేదీ వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా 2 లక్షల 48 వేల 691 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు.జిల్లాలో 27 చోట్ల ఇసుక రీచ్‌లు ఉన్నాయని, అక్కడి నుండి ఇసుకను బుకింగ్ ద్వారా తీసుకోవచ్చన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై నిఘా ఉంచాలని, రాత్రిపూట తనిఖీలు చేపట్టాలని సూచించారు. 'మన ఇసుక వాహనం' విధానాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాలని, డ్రోన్ ద్వారా వాగులలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, గనుల శాఖ, భూగర్భ నీటి వనరుల శాఖ, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామునే పట్టణ పారిశుధ్యం పై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పెషల్ ఫోకస్

**అధికారులతో కలిసి ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన చైర్మన్**





**వేములవాడ,మే 06 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే ఆయన క్షేత్రస్థాయిలోకి దిగి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు.మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పారిశుధ్య పనుల్లో సిబ్బంది కానీ, అధికారులు కానీ అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. సానిటేషన్ సిబ్బంది కేటాయింపులు, పనుల ప్రగతిని ఆరా తీస్తూ, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పుల్కం రాజు పేర్కొన్నారు. భక్తులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేస్తూ, పారిశుధ్య కార్మికులను మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం

**హుస్నాబాద్ మే 06 (తెలంగాణ వాణి ఆర్ సి)**



రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్‌లకు చైర్మన్లు, వైస్ చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని మున్నూరు కాపు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించారు. ఈ నియామకంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, మున్నూరు కాపు సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేశారు.మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ కుమారుడైన శ్రీరామ్ చక్రవర్తికి రాజకీయ, సామాజిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ఆయన పలు కీలక పదవుల్లో సేవలందించారు. ఏపీ స్టేట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా (2006--2009), ఏపీసీసీ జనరల్ సెక్రటరీగా, ఏపీ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా (2002--2007), ఏపీ హౌస్‌ఫెడ్ డైరెక్టర్‌గా (2001--2006) పని చేశారు. అదేవిధంగా మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం చైర్మన్‌గా, మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడిగా, స్టేట్ ఏపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా, హుస్నాబాద్ నియోజకవర్గ పీసీసీ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. బి ఈ., ఎల్.ఎల్.బి. విద్యార్హతలు కలిగిన శ్రీరామ్ చక్రవర్తి టీపీసీసీ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో 37 వేలకు పైగా సభ్యులను చేర్పించిన క్రియాశీల నాయకుడిగా గుర్తింపు పొందారు. సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మున్నూరు కాపుకార్పొరేషన్ కు సమర్థుడైన నాయకుడిని చైర్మన్‌గా నియమించడం శుభపరిణామమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఆయన నియామకంతో మున్నూరు కాపు వర్గానికి విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయితో పట్టుబడ్డ నిందితులపై కేసు నమోదు

- 160 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీనివాసులు



**వేములవాడ,మే 06 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయించడానికి వచ్చిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ శివారులోని చెక్కపల్లి రోడ్డులో ఉన్న పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయించబడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దాడులు నిర్వహించారు.బుధవారం మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.?పోలీసుల విచారణలో వారు నాంపెల్లి గ్రామానికి చెందిన జడల నాగరాజు (50) మరియు వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి (60)గా గుర్తించారు.వారి వద్ద నుండి 160 గ్రాముల గంజాయి సుమారు 8,000 రూపాయల విలువైన సరుకును, ఒక వివో మొబైల్ ఫోన్‌తో పాటు హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వేములవాడకు చెందిన ఒక వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, కొంత వినియోగించుకున్న తర్వాత మిగిలిన దానిని విక్రయించేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో అంగీకరించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వేములవాడ టౌన్ పరిధిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి వంటి నిషేధిత పదార్థాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.

# ధాన్యం తరలింపునకు లారీల సంఖ్య పెంచాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల,మే 06 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని వెనువెంటనే తరలించేందుకు వీలుగా లారీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ రవాణా కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బుధవారం బోయినపల్లి మండలం కొదురుపాక, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలకు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం నిల్వలు, జరిగిన తూకం, రైస్ మిల్లులకు తరలించిన వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా రవాణా వాహనాలను



సిద్ధం చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని అన్నారు.అకాల వర్షాల సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్లు ఇతర ముందస్తు ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని, నిబంధనలకు లోబడి పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగాలని అధికారులను ఆదేశించారు.

**మిల్లుల వద్ద హమాలీల సంఖ్య పెంచాలి :**
అనంతరం బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లిలోని సుహాస్ రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించినారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను పెంచడం ద్వారా ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్‌లైన్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా వ్యవస్థను పటిష్టం చేయాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో రైతు వేదికలో రైతు సంక్షేమ అవగాహన సదస్సు

- రైతులకు పూర్తి సహకారం అందిస్తాం -
- పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్

**చర్ల (తెలంగాణ వాణి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చర్ల మండల రైతు వేదికలో బుధవారం రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ అవగాహన సదస్సులో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ మాట్లాడుతూ, పంట రుణాలు, ఎరువులు, పురుగు మందులు, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు, సీఎస్సీ, ఏఈవో సేవలు, బంగారం మీద రుణాల విషయంలో సహకార సంఘం ద్వారా రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి అంశంలో తమ వంతు



సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో నాణ్యతలేని విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు రైతులను మోసం చేయవద్దని సూచించడంతో పాటు, రైతులు కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఈఈ తిరుపతిరావు మాట్లాడుతూ, చెరువులలోని మట్టి వ్యవసాయానికి ఎంతో అనుకూలమని తెలిపారు. చెరువుల పూడిక తీసే సమయంలో రైతులు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇచ్చి మట్టి తరలింపుకు సహకరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, చర్ల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే. ఇదయ్య, మేజర్ పంచాయతీ సెక్రటరీ పూజారి, ఏడీ సుధాకర్, రైతు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు రామకృష్ణ, సీఈవో ప్రభు, ఏవో లావణ్య, గన్నవరం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, దేవానగరం సర్పంచ్ పూనెం లక్ష్మి, ఏఈఓ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు. రైతు వారోత్సవాలు ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగు కోసం రైతుల అభివృద్ధికి ప్రోత్సహించాలి

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం (తెలంగాణ వాణి)**
భద్రాచలం మండలంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి పంటల సాగులో ముందుండాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. రైతులు అధికారులతో సమన్వయంయి చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



# అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలి

**వనపర్తి జిల్లా డిసిసి చీఫ్ , రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి**

**వనపర్తి : మే 6, ( తెలంగాణ వాణి ప్రతినిధి ):**
ప్రజాపాలన ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, రైతులకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులకు ఉందని, వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు పిలవడంతో ఆయన సందర్శించారు. ఐకెపి సెంటర్ల నిర్వహణ తీరును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఐకెపి , మెప్మా, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే దళారులు తరువు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని రైతులు విన్నవించడంతో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభితో చరవాణిలో మాట్లాడి పలు సమస్యలను



వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చిత్తదేవులతో పనిచేస్తుందని చిన్నచిన్న పొరపాట్లు ఉంటే వెంటనే సరి చేయాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా పనిచేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంటు, తేమ శాతానికి సంబంధించిన



పరికరాలు , వర్షం వస్తే ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికలతో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట ఆ గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్లికమ్మ, రైతులు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా విలేకరి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

**జహీరాబాద్/టౌన్: మే 06(తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణా వాణి విలేకరి నగేష్ జన్మదిన వేడుకలు జహీరాబాద్ పట్టణంలో మంగళవారం రోజు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం,రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టెంపల్లి బాలరాజ్ , జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్, జర్నలిస్ట్ రత్నం, మల్లేష్, నవీన్, మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ జర్నలిజం రంగంలో నిజాయితీగా, నిష్పక్షపాతంగా పని చేస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని కొనియాడారు. సమాజానికి విలువైన సేవలు అందిస్తున్న ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట మండలం మే 6:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాన్ , వెంకంపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను బుధవారం రోజున ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు . వెంకంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుని గృహప్రవేశాని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అలాగే లింగంపల్లి కలాన్ గ్రామంలో సర్పంచ్ అనిత గోపాల్ గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామాల కార్యదర్శులు , గ్రామ వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు .

## ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా



పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4-6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు.

మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది.

# అరటి పండును అలుసుగా చూడొద్దు...!



అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది.

అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉండటంతో బరువు పెరగదు. పొటాషియం అధికంగా ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. మనసు హాయిగా ఉండేలా సీరోటోనిన్ పెరుగుతుంది.

కండరాలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. రోజూ అరటిపండు తినడం పూర్తిగా ఆరోగ్యానికి మంచిది. అనేక పోషకాలతో నిండిన అరటిపండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మీకు తెలుసా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండులోని ఫైబర్, చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం అనే రెండు ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?

చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేకపోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు.



చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు.మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

## మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!



మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం - ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్కును పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి.

## రోజుకు ఒకటి రెండు తింటే గుండెపోటుకు చెక్..!



ఇందులో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.. వాల్‌నట్స్ అన్ని డ్రై ఫ్రూట్స్‌లో అత్యంత శక్తివంతమైనవిగా చెబుతుంటారు. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అందువల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు వైద్య నిపుణులు. వాల్‌నట్స్ ఆరోగ్యంపై ప్రభావం చాలా శక్తివంతమైనది. ప్రతి డ్రై ఫ్రూట్ దాని ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, వాల్‌నట్స్ వాటిలో అత్యంత శక్తివంతమైనవి. అలాగే ఆరోగ్యకరమైనవి. వాల్‌నట్స్‌లో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మెదడు: వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు కణాల పెరుగుదలకు, న్యూరాన్‌ల మధ్య మెరుగైన జరిగే ప్రక్రియకు సహాయపడతాయి. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు ఆలోచన మెరుగుపడుతుంది.ఒత్తిడిని తగ్గిస్తుంది: ఒత్తిడితో బాధపడేవారికి వాల్‌నట్స్ తినడం చాలా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ట్రిప్టోఫాన్ అనే రసాయనం ఉంటుంది. ఇది స్థిరమైన మానసిక స్థితిని కాపాడుకోవడానికి సహాయపడే సెరోటోనిన్ అనే హార్మోన్‌ను పెంచే అమైనో ఆమ్లం. దీని ప్రకారం.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల ఒత్తిడి, ఆందోళన, నిద్ర సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. గుండెకు మంచిది: వాల్‌నట్స్ తినడం గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఫైబర్ ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# ఉప్పు, జామకాయ కలిపి తింటున్నారా?



జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న జామకాయ ప్రయోజనాలు దాని రుచిని మించి ఉంటాయి. దాని తీపి, ఉప్పగా ఉండే రుచితో జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. ఇలా తినటం సరైనదేనా..? జామకాయను ఉప్పుతో ముఖ్యంగా నల్ల ఉప్పు, లేదా రాతి ఉప్పుతో కలిపి తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అదనపు విటమిన్ సిని అందిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఉప్పు జామ రుచిని పెంచడమే కాకుండా ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. అయితే, మీకు అధిక రక్తపోటు ఉంటే, తక్కువ ఉప్పును వాడండి. జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది నల్ల ఉప్పుతో కలిపితే మలబద్ధకం, ఆమ్లత్వం, ఉబ్బరం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## ఖర్జూరం, పాలు 15రోజులు తాగండి చాలు.. ఈ సమస్యలకి దూరంగా ఉండండి..!



మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. ఖర్జూరంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి, బి12 ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.

## రోజూ వాడే ఉప్పు గురించి ఎవరికీ తెలియని నిజం..!



స్వచ్ఛమైన ఉప్పుకు గడువు తేదీ ఉండదు, కానీ ప్యాకెట్లపై కనిపించే తేదీ అయోడిన్, యాంటీ-కేకింగ్ ఏజెంట్ల ప్రభావం తగ్గడాన్ని సూచిస్తుంది. తేమ, గాలి తగలడం వల్ల అయోడిన్ పోషక విలువ క్షీణిస్తుంది, ఉప్పు ముద్దలుగా మారుతుంది. గడువు ముగిసినా, సరిగ్గా నిల్వ చేస్తే ఉప్పు సురక్షితమే; దాని పోషక విలువ మాత్రమే తగ్గుతుంది. గాలి చొరబడని కంటైనర్లలో నిల్వ చేయడం ఉత్తమం. వంటగదిలో అతి ముఖ్యమైన పదార్థం ఏది అంటే.. అందరూ ఠక్కున చెప్పే సమాధానం ఉప్పు అని. ఎందుకంటే? ఉప్పు లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. కూర ఎంత మంచిదైనా చిటికెడు ఉప్పు లేకపోతే, ఆహారం తినకూడనిదిగా ఉంటుంది. అందుకే ఉప్పు లేని కూర వృథా అనే సామెత ఉంది. రుచిలో మాత్రమే కాకుండా ఆహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో కూడా ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, మనం ప్రతిరోజూ ఉపయోగించే ఈ ఉప్పుకు గడువు తేదీ ఉంటుందా..? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మార్కెట్‌లో లభించే ఉప్పు ప్యాకెట్లపై గడువు తేదీని చూసి చాలా మంది అయోమయానికి గురవుతారు. నిజానికి స్వచ్ఛమైన ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ఇది ప్రకృతిలో త్వరగా చెడిపోదు. ఉప్పు తేమను ఆకర్షిస్తుంది. ఇది బ్యాక్టీరియా, సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గిస్తుంది. అయితే, మనం ఉపయోగించే టేబుల్ సాల్ట్ కేవలం ఉప్పు మాత్రమే కాదు. దానిలో అయోడిన్ కూడా కలుపుతారు. శరీరానికి అవసరమైన అయోడిన్‌ను అందించడానికి ఈ పద్ధతిని అవలంబిస్తారు.

# ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్‌ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

**ఆటోతో ఢీకొట్టి నిలువరించిన తీరు..**
**సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం**
**సన్మానించిన నగర సీపీ సజ్జనర్..**
**నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత**




నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు మంగళవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జిన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్రతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు.కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు.

# అక్రమ పశువుల రవాణా గ్యాంగ్ అరెస్ట్

## "రూ.20 లక్షల విలువైన 89 గోవులు స్వాధీనం

**హసన్ పర్తి :** అక్రమంగా పశువులను రవాణా చేస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తున్న గ్యాంగ్‌ను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.20 లక్షల విలువ గల 89 గోవులను స్వాధీనం చేసుకొని, వాటిని సంరక్షణ కోసం ధర్మసాగర్ గోశాలకు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు గత కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకునిభారీగా పశువులను చింతూరు ప్రాంతం నుండి కొనుగోలు చేసి జహీరాబాద్ మార్కెట్‌లో అమ్మేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో మే 2న చింతూరు పశువుల సంతలో సుమారు రూ.11 లక్షల విలువైన 2 ఆవులు, 87 ఎద్దులను కొనుగోలు చేసి, కంటైనర్‌లో ఎక్కించారు.పోలీసులకు చిక్కకుండా బయలుదేరారు.అనుమానంతో కొందరు వ్యక్తులు కంటైనర్ ను వెంబడించారు. వారిని తప్పించుకునే క్రమంలో నిందితులు వారిని గాయపరిచి వారి యొక్క వాహనాన్ని దోపిడి చేసి పశువులతో పాటు అక్కడి నుండి పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు బానవత్ నాగ ఇచ్చిన




ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. కేవలం కొన్ని గంటల్లోనే గిర్నిబావి ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 89 గోవులు, ఇన్నోవా కారు, బ్రెజ్జా కారు,పశువుల రవాణా కోసం ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఈ కేసును వేగంగా ఛేదించిన హనుమకొండ ఏసిపి నరసింహారావు,కె యు సిఐ రవికుమార్, యస్ ఐ లు, సిబ్బందిని సెంట్రల్ జోన్ డి సి పి దార కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# అస్తమాను నిర్లక్ష్యం చేయెుద్దు

**కరీంనగర్ :** అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్‌పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ వ్యాధిపై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము చల్లగాలికి దూరంగా ఉండడం... పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**కొత్తపల్లి:** ఆశా లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో కొత్తపల్లి, గోకవరం పీహెచ్సీల ముందు నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి లలితమ్మ జయమ్మ మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రవీణ సుజాత శాంతకుమారి సుబ్బమ్మ శేషమ్మ సరోజ జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో ప్రజా దర్బార్

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్. జి**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్.జి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో బుదవారం ఉదయం 8:00 గంటలకు, చిన్నబోయినపల్లి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ఏటూరునాగారం మండలంలోని కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## కేటీఆర్ క్షమాపణ చెప్పాలి టీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్రు వరంగల్ వచ్చే ముందు పొలిమేర దగ్గర ఆగి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. పదేళ్లు అధికారం ఇస్తే వరంగల్ రైతాంగానికి ఏమి చేశారో ముందు సమాధానం చెప్పాలి. మీ పదేళ్ల పాలనలో దేవాదుల కూడా పూర్తి చేయలేదు. వరంగల్ కు డెడికెటేడ్ గా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను కూడా తేలేదని అన్నారు. ఇరిగేషన్ కోసం లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసిన మీరు వరంగల్ కు ఏమీ ఇచ్చారు. నర్సంపేట్, మనుకోట వద్ద మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ పెడతామన్నారు. అది ఎక్కడ పెట్టారో చూపించాలి. సూటు, బూటు వేసుకొనే మాజీ ఐటీ మినిస్టర్ కేటీఆర్ కు అగ్రికల్చర్ గురించి ఏమీ తెలుసు. వరంగల్ కు మీరు రావటం అంటే... కేసీఆర్ రాడని సంకేతాలు ఇస్తున్నారా? కాకతీయ కాలంలోనే రామప్ప, పాకాల లాంటి చెరువులతో ఈ ప్రాంతం ఇరిగేషన్ లో అభివృద్ధి చెందింది. కానీ బీఆర్ఎస్ పదేళ్లలో కొన్ని చెరువుల పూడికలు తప్ప ఏం చేయలేదు? వరంగల్, కాజీపేట, హన్మకొండ నగరాల్లో మూడు రోజులకొకసారి కూడా నీళ్లు రాని పరిస్థితి తెచ్చారని అన్నారు. వరంగల్ ను స్మార్ట్ సిటీ చేస్తామని ఆ దిశగా ఎలాంటి పనులు చేపట్టలేదు. హన్మకొండ బస్టాండ్ ను పూర్తిగా బొందలగడ్డగా మార్చేశారు. మీ పిట్టల దొర మాటలతో మా వరంగల్ బిడ్డలను మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ యూనివర్సిటీలో ఉద్యమకారులను పట్టించుకోని వ్యక్తి కేటీఆర్. ఇప్పుడు రైతు సభ అంటూ మళ్లీ వరంగల్ కు వస్తున్నావా? కాకతీయ యూని వర్సిటీకి కనీసం రూపాయి కూడా ఇవ్వని మీరు వరంగల్ ఎందుకు వస్తున్నారు? అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని చెప్పి ఆ హామీ ఎందుకు పట్టించు కోలేదు. కాకతీయ యూనివర్సిటీకి నిధులు కేటాయిస్తే విద్యావంతులు పుట్టుకొస్తారని వర్సిటీని ఆగం చేశారు. కాకతీయలో కనీసం ఒక్క హాస్టల్ భవనాన్ని కూడా మీ హయాంలో కట్టించలేదు. ఎల్కతుర్తిలో ఐఐటీ కట్టిస్తానని అన్నావ్. ఎక్కడ కట్టించావో చెప్పాలి? వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైంది? బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాకతీయ వర్సిటీ భూములను ఆక్రమించుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోంది. ఉద్యమానికి ఊపిరి పోసిన వరంగల్ ను ఆగం చేసిందే బీఆర్ఎస్. మళ్లీ ఏ మొఖం పెట్టుకోని వస్తున్నారో కేటీఆర్ సమాధానం చెప్పాలని నిలదీసారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాలి

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**హైద్రాబాద్ :** యావత్ ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు మోదీకి ఘనస్వాగతం పలకాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరరు. బెంగాల్ లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అంటున్నారు. దీనికి రాహుల్ గాంధీ కూడా మద్దతు తెలిపాడు. ఓటు చోరి చేసేటోళ్లే చోరీ గురించి మాట్లాడుతున్నారు. వీళ్ళందరికీ చోరీ అలవాటే. అప్పుడు గెలిచారు, ఇప్పుడు వారి చోరీ నడవట్లేదు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పుని అంగీకరించాలి, ప్రజలను అవమానపరిచే మాటలు మాట్లాడడం మంచిది కాదు.ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తివంతమైనది, సర్వోత్తమైనది. దానిని అవమాన పరుస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడమా?మూడు సార్లు మమతా గెలిచినప్పుడు మేం ఏమైనా అన్నామా? ప్రజా తీర్పును గౌరవించాం. కానీ వాళ్లు ఓడిపోతే ఈవీఎంలు, ఈసీఐ, దేశాన్ని నిందిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

## క్రీడా సంఘాలకు సహకరిస్తాం మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి

**హైద్రాబాద్ :** రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కొరకు క్రీడా సంఘాలు నిర్వహించే అన్ని కార్యక్రమాల విజయవంతనికి సంపూర్ణంగా సహకరిస్తామని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేనారెడ్డిలు తెలిపారు. ఎల్ బి స్టేడియంలో 09 ఛ 10 మే 2026 నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌అధికారిక బ్రోచర్‌ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె. శివసేన రెడ్డి ఆవిష్కరించారు. ఈ చాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్ , ఆర్‌ఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. నర్సింగ్ రావు, హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సంతోష్ పాల్గొని, తెలంగాణలో కిక్‌బాక్సింగ్ అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం

**హన్మకొండ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ, ధనసరి సీతక్క ప్రారంభించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల వాగ్ధానంగా నాడు ఏఐసిసి అగ్ర నాయకులు, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ సభ నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతి ప్రభుత్వంగా పరిపాలనం దిస్తున్నాం. రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12,000 రైతు భరోసా దశాబ్దాల భూ సమస్యల పరిష్కారానికి "భూభారతి" వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతు వారోత్సవాల్లో బాగంగా మే 5, 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న ఈ రైతు మేళాలో రైతులకు అవసరమైన యాంత్రిక పరికరాలను సబ్సీడీపై అందిస్తున్నాం. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నాను. రైతు మేళా వేదికగా భూసార పరీక్షలు నిర్వహించిన అధికారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. మద్ధతు ధర అడిగినందుకు ఖమ్మంలో

# ‘తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా’ మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ ‘ద ఒడిస్సీ’ తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టాన అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ ‘ద ఒడిస్సీ’. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లైజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య-కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన ‘ద ఒడిస్సీ’ పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



# ‘జన నాయగన్’కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా ‘జన నాయగన్’ కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే అమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ ‘జన నాయగన్’ విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి. ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

# ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్-ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# ‘టాక్సిక్’లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘టాక్సిక్’ చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. “నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే” అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్టైంది. ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో ‘టాక్సిక్’ వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar
MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com